


ఇంత కంటే ఏమి కావాలి అభయ సంస్థకు

గురూజీ గారికి నమస్కారాలు. PMC

టీవీలో ప్రసారమైన మీ ఇంటర్వ్యూను చూశాను. నిజంగా చాలా బాగుంది. మీరు అందిస్తున్న సామాజిక సేవల్లో నేను కూడా ఒక చిన్న ఉడుతాభత్యం చేయగలిగాననిి గర్వంగా చెప్పుకుంటున్నాను. ఈ అవకాశం ఇచ్చిన గురూజీ గారికీ, రమణ సార్ గారికీ పాదాభివందనాలు.

మీరు చెప్పిన ప్రతి విషయంలోనూ స్పష్టత ఉంది. ఎలాంటి సేవలు అందిస్తున్నారు అనే విషయంపై మీరు చేసిన విశ్లేషణ ఎంతో అర్థవంతంగా ఉంది. మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకొని నేనూ ముందడుగు వేస్తున్నాను.

ఇంటర్వ్యూ ప్రారంభంలో మీరు చెప్పిన మాట — “బాధ ఉంటే, మనం చేసే ప్రయత్నానికి ఎలాంటి అడ్డంకులు ఉండవు” — నా జీవితంలో నిజమైంది. రెండు నెలల క్రితం, 2025 అక్టోబర్ 19న, మా ఆయన అకస్మాత్తుగా మరణించారు. ఏం చేయాలో తెలియక, బయటకు ఎలా రావాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నప్పుడు నా చేతిలో ఉన్నది అభయ భవిత మాత్రమే.

ఆ అభయ భవిత ద్వారా నా బాధను పిల్లల మధ్యలో పంచుకొని కొంత తేలిక పొందగలిగాను. అలాగే, ఇంటి ఖర్చుల కోసం నెలవారీ జీతాన్ని అభయ ద్వారా గౌరవ వేతనంగా అందుకోవడం ద్వారా కుటుంబ బాధ్యతను కూడా నిర్వర్తించగలిగాను. అలా రెండు విధాలుగా నా జీవితంలోని కష్టాన్ని అధిగమించడానికి అభయ భవిత ఎంతో సహాయపడింది.

ఇతరులకు ఇది ఏమిచ్చిందో తెలియదు కానీ, నాకు మాత్రం ఆత్మవిశ్వాసం, ధైర్యం ఇచ్చింది అభయ భవిత మాత్రమే. ఇందులో నేను భాగంగా ఉండగలిగినందుకు స్వామీజీ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. మాకు ఇంత ధైర్యాన్ని ఇచ్చిన స్వామీజీ గారిని స్ఫూర్తిగా తీసుకొని, ఏ పనినైనా చేయాలనే నిర్ణయానికి వచ్చాను.

ఇంటర్వ్యూలో మీరు చెప్పిన విషయాలు అన్నీ ఎంతో బాగున్నాయి.

ధన్యవాదాలు స్వామీజీ. - Girija, Bhavita SoulDear, Andhrapradesh

https://youtube.com/shorts/1yeDQfhMvtI?si=VIbU-iYsKmJIrzZV

Founder's interview at PMC Channel

https://youtu.be/nCajYZElRc8